## ఓంకారేశ్వరాలయంలో కైలాసగిరిస్వామి


ఓంకారేశ్వరుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న కైలాగిరి స్వామి

**బత్తలపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** మండలకేంద్రం లోని శ్రీలలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వరున్ని కైలాసం పీఠాధిపతి కైలాసగిరి స్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి వచ్చిన ఆయన ఓంకారేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో పాటు ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్‌బాబు స్వామి వారిని ఆలయంలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన శివదీక్షాపరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో సవితమ్మ


లోకేష్‌తోపాటు పాదయాత్ర చేస్తున్న సవిత

**పెనుకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాద యాత్రలో ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత మంగళవారం పాల్గొన్నారు. పాదయాత్ర ఐదవ రోజు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం కృష్ణాపురం నుంచి నారా లోకేష్ పాద యాత్ర సాగింది. లోకేష్‌తో పాటు సవితమ్మ సైతం పాద యాత్ర చేశారు. అనంతరం దేవదొడ్డి గ్రామంలో నారా లోకేష్ కురుబ సామాజికవర్గం వారితో ముఖాముఖి ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పలు డిమాండ్ల కులస్తులు లోకేష్‌దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని పరిష్కరిస్తామని ఆయన వారికి తెలిపారు. కురుబ కులస్తులు ఆనందం వ్యక్తంచేసి లోకేష్‌ను సవిత, కురుబకులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. సవిత కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతుందని అక్రమ కేసులు పెట్టి వైకాపా ప్రభుత్వం వేదిస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగకూడదు అనే సైకో మనస్తత్వం జగన్‌రెడ్డిది అని దుయ్యబట్టారు.

## నా ఇంటి స్థలం నాకిప్పించండి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన బాధిత మహిళ**


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పెనుకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలంకు నకిలీ పట్టాలు సృష్టించి దురాక్రమణ చేశారంటూ సోమందేపల్లి గ్రామానికి చెందిన మంజుళ అనే మహిళ తహశీల్దార్ స్వర్ణలత వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ.. 2013లో సర్వే నెంబర్ 668లో 3 సెంట్లు స్థలం నా పేరు మీద ప్రభుత్వం పట్టా ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో నా నా భర్త మధుమేహన్ తీవ్ర అనారోగ్యం పాలవడంతో వైద్యం కోసం పెనుకొండ పట్టణంలోని ఓ మహిళ వద్ద అప్పు చేశామన్నారు. అప్పుకు పూచికత్తుగా నా పట్టాను పెట్టానని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో తనకు తెలియకుండా మా స్థలంలో మంగమ్మ అనే మహిళ దురాక్రమణ చేసి పునాదులు తవ్వమన్నారు. ఆ స్థలానికి సంబంధించి మంగమ్మ నకిలీ పట్టాను సృష్టించి ఈ స్థలం మాదేనంటూ ఇల్లు నిర్మాణానికి పూనుకున్నారన్నారు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని తహశీల్దారును ఆమె వేడుకున్నారు.

## కుష్టు వ్యాధి పట్ల అవగాహన సదస్సు


కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, జనవరి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికైనా స్పర్శలేని మచ్చలు, రాగి రంగులో మచ్చలు ఉంటే తక్షణమే వైద్య సిబ్బందికి తెలపాలని తద్వారా ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య, సూపర్‌వైజర్ రాజేష్, వెంకటనారాయణ, వైద్య సిబ్బంది రవి, పద్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కందులు కంచికేనా

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతినెలా తెల్లరేషన్ కార్డు దారులకు బియ్యంతోపాటు కంది బేడలు, వంట నూనె, చెక్కెర, మైదాపిండి, చింత పండు, ఉప్పు, ఇలా ఐదారు రకాల వస్తువులను సబ్సిడి ధరలకు కార్డు దారులకు అందించే వారు కానీ ఇప్పుడు మాత్రం బియ్యం ఒక్కటి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బియ్యం, కందులు, చెక్కెరనైనా ప్రతి నెలా సరఫరా చేయాల్సి ఉండగా వాటిని కూడా సక్రమంగా డీలర్లకు సరఫరా చేసి కార్డు దారులకు ఇవ్వడం లేదని కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటి మార్కెట్‌లో వంట నూనెలు, కందులు, చెక్కెర ధరలు ఎక్కువగా ఉన్నాయని ఈ నెల అయినా కందులు సరఫరా అవుతాయని అనుకుంటే ఎఫ్‌పి షాపు దారులకు కందులు అందక పోవడంతో ఈ నెల కూడా కందులు కంచికేనా అని కార్డు దారాలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కార్డు దారులకు బియ్యంతోపాటు కందులను తప్పనిసరిగా ఇవ్వాలని కార్డు దారులు కోరుతున్నారు.

## ఆర్‌బికె ఆకస్మిక తనిఖీ


తనిఖీ చేస్తున్న ఏఓ

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇరిగేపల్లి, బ్యాడిగెర ఆర్‌బికె కేంద్రాలను వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2023 సంవత్సరంలో రైతులు సాగు చేసిన పంటల వివరాల నమోదు సూపర్‌చెక్ చేశారు. అదే విధంగా ప్రతి రైతు తప్పని సరిగా ఇకెవైసి చేసుకోవాలని, రైతులకు ఎంతో ఉపయోగకరంగాఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు అందే సబ్సిడిలు, సంక్షేమ పథకాలు, పనిముట్లు, యంత్రాలు, పిఎం కిసాన్ సమ్మాన్ యోజన, ఇన్‌పుట్ సబ్సిడి, భీమా లాంటివి రైతుల ఖాతాల్లో జమా కావాలంటే రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేసుకోవాలన్నారు. వీరి వెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ఏఈఓ దిల్‌షాద్ ఉన్నారు.

### 2న ఉరవకొండ జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో నాణెములు, నోట్ల ఉచిత ప్రదర్శన

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 2వ తేదీన ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాణెములు, నోట్ల ఉచిత ప్రదర్శన జరుగుతుందని సేకరణకర్త, పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బత్తల నాగభూషణం తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ క్రీస్తు పూర్వం నుండి నేటి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వరకు భారతదేశంతోపాటు దాదాపు 175 దేశాలకు సంబంధించిన నాణెములు, నోట్లను ఉచిత ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన వివరించారు.

## వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టండి

**- అధికారుల తీరుపై మండి పడుతున్న కౌన్సిలర్లు**


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసింహా

**మడకశిర టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** మడకశిర నగర పంచాయితీ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టాలని సభ్యులు సమావేశంలో అధికారులను డిమాండ్ చేశారు. మ ంగళవారం మడకశిర నగర పంచాయితీ పాలక వర్గ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసింహా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 12 గంటలకు ప్రారంభించి కేవలం 45 నిమిషాల్లోనే సమావేశాన్ని కూడా ముగించారని పలువురు సభ్యులు మండి పడుతున్నారు. ఈసందర్భంగా వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. నగర పంచాయితీ పరిధిలో 20 వార్డులు ఉండగా కేవలం నాలుగు వార్డులలో మాత్రమే అభివృద్ధి పనులు అధికారులు చేపట్టడం ఎంత వరకు సమంజసం అని అధికారుల తీరుపైన సభ్యులు మండి పడ్డారు. తాము కూడా ప్రజల చేత ఎన్నుకోడ్డ ప్రజా ప్రతినిధుల మని కేవలం నాలుగువార్డులకే అభివృద్ధి పనులు చేపడితే తమ వార్డు ప్రజలకు తాము ఏం సమాధానం చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. తమ వార్డులలో కూడా వచ్చే సమావేశం నాటికి అభివృద్ధి పనులు పట్టకపోతే ఇక నుంచి సమావేశానికి హాజరు కామని సభ్యులు అధికారులకు తెలియజేశారు. గత కొంత కాలంగా చాలా వార్డులలో వీధి దీపాలు కూడా వెలగడం లేదని ప్రజలకు అంతరాయం కలుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మరో 15 రోజుల్లో శివరాత్రి పండుగ వస్తుంది కాబట్టి వెనువెంటనే అన్ని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశానికి హాజరైన సభ్యులతో అధికారులు పుస్తకాలలో ఎలాంటి అజెండా చూపకుండా, ప్రగతి నివేదికలు కూడా పొందుపరచకుండా సభ్యులతో సంతకాలు చేసుకోవడం పట్ల సభ్యులు మండి పడ్డారు. ఇలాంటి పద్ధతికి స్వస్తి చెప్పి రానున్న సమావేశం నుంచి ఎజెండాను ప్రగతిని కచ్చితంగా పుస్తకాలలో రాసి ఉంటే దానిని చదివి తమ సంతకాలు పెడతామని లేకపోతే సంతకాలు చేయడం జరగదని సమావేశానికి కూడా తాము హాజరు కామని సభ్యులు పేర్కొన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ ప్రభాకర్‌రావు ఇక నుంచి అలా జరగకుండా మొత్తం పుస్తకంలో రాయించి సభ్యులకు చదువుకున్న తర్వాతనే సంతకాలు తీసుకుంటామని తెలియజేశారు. నగర పంచాయితీ పరిధిలో భూగర్భజలాలు పుష్కలంగాఉన్నప్పటికీ కొన్నివార్డులలో నీటిసరఫరా అస్తవ్యస్తంగా ఉందని కావున రానున్నది వేసవి కాలం కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వారానికి కనీసం రెండు సార్లు ప్రతి వార్డులో నీరు సరఫరా అందించే విధంగా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. కొన్ని చోట్ల మంచి నీటి పైపులైన్లు దెబ్బతిని నెలలు గడుస్తున్నప్పటికీ వాటికి మరమ్మత్తులు చేయలేదని వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజలకు నీరు సక్రమంగా చూడాలని పలువార్డులలోని కౌన్సిలర్లు అధికారులనుకోరారు. ఈ సమావేశానికి నగర పంచాయితీ ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మమ్మ, రామచంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యులు పాలక వర్గ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ నుంచి టిడిపిలోకి వలసల పర్వం


టిడిపిలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జనవరి 31 ప్రభాత వార్త :** మడకశిర నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా రెండు నెలల నుంచి వైసీపీ నుంచి భారీగా వలసలు పర్వం కొనసాగుతోందని తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్‌లో అమరాపురం మండలం హేమావతి పంచాయితీ నుంచి వైసీపీ పార్టీ వీడిన రమేష్, చిత్తయ్య, వెంకటేష్, హరీష్, రమేష్, రాజు, పాండప్ప, బాలకృష్ణ, ప్రతాప్ తదితరులు దాదాపుగా 20 కుటుంబాలు వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. అనంతరం మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికి పసుపుకండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం అసమర్థపాలన ఓర్వలేకనే తెలుగు దేశం పార్టీలోకి చేరామని వైసీపీ పార్టీ వీడి తెలుగు దేశం పార్టీలోకి చేరిన కార్యకర్తలు తెలిపారు. వైసీపీ పాలన అభివృద్ధి శూన్యం అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మా ధ్యేయమని వారు తెలిపారు.

## షేక్షానుపల్లిలో 2వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాత వార్త :** మండల పరిధి లోని షేక్షానుపల్లి గ్రామంలో మంగళవారం 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఆయన గ్రామానికి చేరుకోగానే స్థానిక వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గడిచిన మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గూర్చి వివరిస్తూ బ్రోచర్లను పంపిణీ చేశారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తున్న జగన్ ప్రభుత్వాని ్న మరొకమారు ఆశీర్వదించాలని కోరారు. సాయంత్రం మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగన్న, ఎంపీటీసీ రామలింగప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, పెన్నహోబిళ ం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొనగా యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్.హుసేన్‌బాషా మృతి


ఎస్.హుసేన్‌బాషా (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న ఎస్.హుసేన్‌బాషా (48) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా మెదడుకు సంబంధించిన దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం మధ్యాన్నం 2.40 గంటలకు గుంతకల్లులోని ఆయన నివాసంలో కన్నుముశారని ప్రాజెక్టు అధికారులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఎంతో గౌరవంగా నడుకునే వ్యక్తి అనారోగ్యానికి గురై మరణించడంపై సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి, ప్రాజెక్టు కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా హుసేన్‌బాషా గత 2017 నుండి ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టులో పనిచేస్తున్నారు.

## నెల్లిమర్ల అమరులకు ఘననివాళి


అమరుల చిత్రపటాలకు పలమాల వేసి నివాలులర్పిస్తున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** విజయనగరం నెల్లిమర్ల జూటోమిల్ అమరవీరులకు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక పార్టీ కారా ్యలయంలో అమరులైన కార్మిరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.సురేష్ మాట్లాడుతూ 1994 జనవరి 29న మిల్లు యాజమాన్యం అక్రమ లాకౌట్ ప్రకటించడంతో మిల్లును తెరిపించాలని కార్మికులు ఆందోళన చేస్తున్న సందర్భంలో కార్మికులమీద అమానుషంగా పోలీసులు కాల్పులు జరపడంతో 5 మంది కార్మికులు అమరులు కావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి ఆశయాలను కొనసాగిస్తామని వారి స్ఫూర్తితో పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, చిన్నా, నాయకులు రఘునాథరెడ్డి, దేవేంద్ర, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్**


మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

**గుంతకల్లు టౌన్, జనవరి 31 ప్రభాత వార్త :** జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోవడంలేదని పక్క రాష్ట్రంలో కేరళను ఆదర్శంగా తీసుకుని 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జగనన్న, టిడ్కో లబ్దిదారుల ఘోష కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం జగనన్న ఇళ్ల నిర్మాణానికి 44 గజాలు మాత్రమే స్థలం కేటాయించడం జరుగుతోందని అది ఏమాత్రం సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే అర్హులైన వారితో అర్జీలు స్వీకరించి 90 రోజుల్లోగా స్థలాలు ఇచ్చేలా చూడాలన్నారు. అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఇంకా పట్టణంలో 15 వేల మంది లబ్దిదారులు వున్నారన్నారు. వీరికి వెంటనే ఇంటి స్థలం కేటాయించకపోతే ప్రభుత్వ భూమిని ఆక్రమించి పట్టాలు కేటాయిస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 6న నిరసన కార్యక్రమాలతో పాటు విజయవాడలో ఫిబ్రవరి 22న జరుగు మహాధర్నాకు లక్షలాది మంది తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వినతిపత్రం తీసుకోవడానికి కమీషనర్ రాకపోవడంతో లబ్దిదారులు, నాయకులు మున్సిపల్ కమీషనర్ చాంబర్‌లోకి దూసుకెళ్లారు. దీంతో కొంతసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. టూటౌన్ సిఐ గణేష్ చొరవ తీసుకుని కమీషనర్ బండిశేషన్నకు తెలపడంతో కమీషనర్ కార్యక్రమం జరుగుతున్న చోటికి వెళ్లి మెమొరాండం స్వీకరించారు. అనంతరం వంటావార్పు నిర్వహించి లబ్దిదారులకు వడ్డించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకులు రాముంరాయల్, రామాంజినేయులు, పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**గుత్తి, జనవరి 31 ప్రభాత వార్త :** పట్టణంలోని దళితవాడ లో మంగళవారం తెల్లవారుజా మున కాశీం (30) అనే యువకు డు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యక్తిగత కారణాల తో అతను ఈ ఆఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. కాగా ఫిబ్రవరి 22న గార్లదిన్నె సమీపంలో వివాహం జరగాల్సి వుంది. ఈ నేపథ్యంలో వరుడు కావాల్సిన యువకుడు మృత్యువాతపడడంతో ఆ కుటుంబసభ్యుల రోధనలు ఆసుపత్రి ప్రాంగణంలో మిన్నంటాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయికి మోడల్‌కళాశాల విద్యార్థి ఎంపిక



**గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త :** పట్టణంలోని మోడల్‌కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మమత అనే విద్యార్థిని ఫుట్‌బాల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్-19 ఫుట్‌బాల్ గేమ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ విద్యార్థిని ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్య క్తం చేశారు. జాతీయస్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడి మృతి

**-మాళాపురం-విడపనకల్లు మధ్యలో ఘటన**


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేల్పుమడుగుకు చెందిన రైతు పురుషోత్తంరెడ్డి

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం మాళాపురం గ్రామంవద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేల్పుమడుగు గ్రామానికి చెందిన రైతు పురుషోత్తంరెడ్డి (55) మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే...పురుషోత్తంరెడ్డి మాళాపురం-విడపనకల్లు మధ్యగల పెట్రోల్ బంకులో పెట్రోల్ వేయించుకోవడానికి ద్విచక్రవాహనంలో రోడ్డు దాటుతుండగా ఉరవకొండ నుండి బళ్లారికి వెళుతున్న ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో తీవ్రగాయాలైన అతన్ని 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన పురుషోత్తంరెడ్డి

**విడపనకల్లు, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని ఇండియన్ పెట్రోల్‌బంక్ సమీపంలో మంగళవారం సాయంత్రం ఆర్టీసి బస్సు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వేల్పుమడుగు గ్రామానికి చెందిన పురుషోత్తంరెడ్డి (60) బైకుపై రోడ్డును క్రాస్ చేస్తున్న క్రమంలో మోటర్‌సైకిల్‌ను ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పురుషోత్తంరెడ్డి పాలవ్యాపారం చేసేవాడని స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభమైన ప్రసన్న: లక్ష్మీ బ్రహోత్సవాలు


అలంకరణలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి

**అమరాపురం, జనవరి 31 ప్రభాతవార్త** మండల కేంద్రంలో వెలసిన పురాతన కాలం నాటి శ్రీ ప్రసన్న లక్ష్మీ దేవాలయం నందు బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకం,అంకురార్పణం కార్యక్ర మాలను ఆలయ అర్చకులు శ్రీనిధి భట్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వారికి విశేష పూజా కార్యక్ర మాలు వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సో వాలు నేటి నుంచి 9వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం వెంకట సుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. 5వ తేదీ పౌర్ణమి సందర్భంగా స్వామివారి బ్రహ్మ రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నాలని వారు కోరారు. అదే విధంగ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి 28వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాతసేవ రుద్రాభిషేకం, శాంతిహో మం, మహామంగళహారతి కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. హరీష్ భట్టర్, నరేష్‌భట్టర్, నరసింహభట్టర్‌ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

## 18 నుంచి హేంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహోత్సవాలు



**అమరాపురం, జనవరి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంధ్ర, కర్నాటక ప్రాంతానికి చెందిన భక్తులు కొంగు బంగారంగా వీరాజిల్లుతున్న సిద్ధేశ్వరస్వామి బ్రహోత్సవాలు 18 నుంచి 25వ తేదీ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, దేవాదాయ శాఖ ఈవో నాగేం ద్ర ప్రసాద్‌రావులు తెలిపారు. 18 న మహాశివరాత్రి, రుద్రాభిషేకం, ఆఖండ పూజ, 19న భాను పల్లకి 20 అగ్ని గుండం, 21 సిరిమాను, 22 చిన్న రథోత్సవం, 23 బ్రహ్మరథోత్సవం 24 వసంతోప్సవం, 25 సేనోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ కోరారు.

## కుష్టువ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలి


ప్రతిజ్ఞచేస్తున్న దృశ్యం

**విడవనకల్లు, జనవరి 31 ప్రభాత వార్త :** మండలం లోని విడవనకల్లు, పి.కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామాల్లో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రజలకు వైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగశంకర్ మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వతేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రి అనే సూక్ష్మక్రిమి ద్వారా సంక్రమిస్తుందన్నారు. గుర్తించడానికి స్పర్శ లేకపోవడం చర్మంపై రాగిరంగు మచ్చలు రావడం లాంటివి వుంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో కొట్టాలపల్లి సర్పంచు రామాంజినేయులు, సూపర్‌వైజర్ నాగశంకర్, డివిఎల్ పద్మకుమారి, ఎఎన్ఎం రాజేశ్వరి, అంగన్‌వాడిటీచర్లు అరుణకాంతమ్మ, చాముండేశ్వరి, ఆశాకార్యకర్తలు లింగమ్మ, జ్యోతి, నాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంతకల్లు బ్రాంచ్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల నీరు విడుదల


నీరు విడుదల చేస్తున్న దృశ్యం

**విడవనకల్లు, జనవరి 31 ప్రభాత వార్త :** మండలంలోని గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు కింద వివిధ పంటలు సాగుచేస్తున్న రైతులకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గడేకల్, డోనేకల్, కడదరబెంచి, ఎన్. తిమ్మాపురం గ్రామాల రైతులు, వైకాపా నాయకులు అధికారుల ఆధ్వర్యంలో వింబగల్లు సమీపంలో వున్న జిరోబైజిరో కెనాల్ వద్ద గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. ఫిబ్రవరి 15 వరకు సాగునీరు వదులుతామని వైకాపా నాయకులకు రైతులకు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, మంజునాథ్, పవన్‌కుమార్, రమేష్, హంపయ్య, మేకల చిన్నతిమ్మన్న, మాల్యం ఎర్రన్న, సచివాలయం కన్వీనర్లు ప్రతాప్‌రెడ్డి, ఉమాశంకర్, ప్రసాద్, రైతులు గౌరవ భీమలింగ, పుండ్యకుల నారాయణ, మాల్యం చిన్నతిక్కన ్న, రామాంజినేయులు, సిద్ధరాముడు, సంగాల శీనప్ప, శర్మస్‌వలి, గాదిలింగ, పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో వాహనాల వేలం

**- రూ.9.82 లక్షల ఆదాయం - సిఐ సుబ్బరాయుడు**


వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 31 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఉత్తర్వుల మేరకు పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా మరియు సెబ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో గోరంట్ల సిఐ సుబ్బరాయుడు, సెబ్ సిఐ సుబ్బారెడ్డిలు గోరంట్ల పోలీసుస్టేషన్‌లో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలకు మంగళవారం వేలం నిర్వహించారు. మొత్తం 51 ద్విచక్రవాహనాలు, 1 ఆటో, 1 క్వాలీస్ వాహనాలకు గోరంట్ల పోలీసుస్టేషన్‌లో బహిరంగవేలం నిర్వహించగా 8,33,000 రూపాయలు రాగా జిఎస్‌టి 1,49,940 రూపాయలు కలుపుకుని మొత్తం 9,82,940 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

## 54 జంటలతో చిత్రావతినదిలో ప్రత్యేక పూజలు

**-గంగను తీసుకొని శ్రీవాసవీదేవాలయానికి చేరుకున్న ఆర్యవైశ్యులు**

**-ప్రత్యేక వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం**


గంగను తీసుకెళుతున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 31 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో వెలసిన శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలో 25వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం 54 జంటలతో 108 మంది ఆర్యవైశ్యులలో పురోహితుల నడుమ గోరంట్ల చిత్రావతి నదిలో మంగళవారం సాయంత్రం ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగను తీసుకుని ర్యాలీగా శ్రీవాసవి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధ, గురు, శుక్రవారాల్లో ప్రత్యేక పూజా కార్య క్రమాలు హోమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాంగుప్తా, గౌరవాధ్యక్షులు దొంతి సూర్యప్రకాష్‌లు తెలిపారు.

# యువగళం పాదయాత్రలో పి.యాలేరు తెదేపా నాయకులు

ఆత్మకూరు జనవరి 31 ప్రభాతవార



యువగళం పాదయాత్రలో పాల్గొన్న పి.యాలేరు కార్యకర్తలు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమం లో భాగంగా ఐదవరోజు జాతీయ తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించి గా నారా లోకేష్‌కు సంఘీభావం వ్యక్తం చేస్తూ ఆత్మకూరు మండల నాయకులు, పి. యాలేరు యువ నాయకులు పాద యాత్రలో చేయి చేయి కలుపుతూ తమ సంఘీ భావం వ్యక్తంచేస్తూ లోకేష్ తో పాటు పాదయాత్ర కొనసాగి స్తున్నారు.అందులో భాగంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు వడ్డిపల్లి నారాయణస్వామి,పి.యాలేరు యువ నాయకులు మెకానిక్ మహేష్, ఓబుళపతి, రవితేజరెడ్డిలు నారా లోకేష్‌తో కలిసి అడిగే స్తూ ఐదవరోజు సుదీర్ఘంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ బాబు స్థానిక ప్రజలు సమస్యలు సామరస్యంగా వింటూ,ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ. పాదయాత్రలో ప్రజల వినతి పత్రాలును స్వీకరిస్తూ లోకేష్‌బాబు అడుగు ముందుకేస్తున్నారని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన విజయ్‌కుమార్‌బాబు

నార్పల రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న విజయ్‌కుమార్‌బాబు

మండల కేంద్రంలోని గార బావి కొట్టాలకు చెందిన బయన్న కుమారుడు అశోక్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసు కు న్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ కుల విజయ్‌కుమార్‌బాబు మృతుని కు టుంబాన్ని పరామర్శించి వారికి అం డ గా వుంటామని భరోసా కల్పించి అంత్య క్రియల కొరకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మహ బూబ్ బాష, ఆకుల కిషోర్, మల్లారెడ్డి, అమరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొరిదిండ్లలో పప్పుశెనగ పంటకోత ప్రయోగం

ఆత్మకూరు జనవరి 31 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగం చేస్తున్న అధికారులు

మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామ ంలో వ్యవసాయాధికారులు పప్పు శెనగ పంట ప్రయోగం మంగళవారం నిర్వహి ంచారు .ముట్టాల రైతు భరోసా కేంద్రం పరిధిలో రబీ సీజన్‌లో సాగు చేసిన పప్పుశెనగ పంటకోత ప్రయోగం మం డల వ్యవసాయా ధికారి వెంకటేశ్వర ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ ఎకరానికి నాలుగు క్వింటాలు నుం చి ఐదు క్వింటాలు వరకు దిగుబడి రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ సుజిత,విజయ కుమార్, ఎఎస్ఓ మమత,రిలియన్స్ కంపెనీ ప్రతినిధులు చంద్ర, విహెచ్‌ఎలు పెర్శి, రూపేష్, గ్రామరైతులు,తదితరులు పాల్గొన్నారు.

# కదిరప్పకు ఘన సన్మానం

శింగనమల, జనవరి 31 ప్రభాతవార్త



డేటా ఎంట్రా ఆపరేటర్ కదిరప్పను సన్మానిస్తున్న దృశ్యం

మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న కదిరప్ప అనంతపురం అర్బన్‌కు బదిలీ అయ్యారు. మంగళ వారం తహశీల్దారు కార్యాలయంలో కార్యాలయ సిబ్బందిబదిలీపై వెళ్తున్న కదిరప్పను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఈశ్వ రమ్మ, డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, ఈడిటి రామకృష్ణ, ఆర్ఐ హను మాన్ ప్రసాద్, విఆర్‌ఓలు శ్రావణి, ఓబులేసు, సీనియర్ అసిస్టెంట్ మంజుళ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చేదోడుతో చేతివృత్తిదారుల మోములో ఆనందం

## ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు

అనంతపురం రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:



సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

రాష్ట్రంలోని నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేయడం జరుగు తుందని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు అన్నారు.మంగళవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో చేదోడు లబ్ధిదారులతో కలసి సర్పంచ్,నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని వర్గాల్లోని అర్హులందరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకేర్చడం జరుగుతుందన్నారు.షాపులున్న రజకులు ,నాయిబ్రాహ్మ ణులు,టైలర్లుకు జగనన్న చేదోడు పథకం మూడొ విడత కిం రూ.10 వేల చొప్పున నగదును సిఎం జగన్‌బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న చేదోడుతో చేతివృత్తి దారుల మోములో ఆనందం వెల్లి విరిసిందన్నారు.జగనన్న చేదోడు పథకం కింద ఉప్పరపల్లి గ్రామంలో 25 మంది వివిధ రకాల చేతి వృత్తి పనులు చేసుకునే వారికి రూ.10 వేలు వారి అకౌంట్‌లో జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్,సచివాలయ ఉద్యోగులు, వలంటర్లీ,జగనన్న చేదోడు లబ్దిదారులు పాల్గొన్నారు.

# బళ్లారి సిటీ కేఆర్‌సీపీ అభ్యర్థిగా లక్ష్మిఅరుణ

బళ్లారి, జనవరి31, ప్రభాతవార్త ;



గాలి లక్ష్మిఅరుణ

బళ్లారి సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏప్రిల్, మే నెలల్లో జరిగే ఎన్నికలకు కళ్యాణరాష్ట్ర ప్రగతిపక్ష (కేఆర్‌పీపీ) అభ్యర్థిగా మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి సతీమణి అరుణాలక్ష్మిని అధీకృతంగా పార్టీవర్గాలు ప్రకటించాయి. విధానసభ ఎన్నికల రంగంలో బళ్లారి జిల్లలలో ఇప్పటికే వేదిక సిద్ధమవుతున్న నేపథ్యంలో కళ్యాణ రాజ్య ప్రగతిపక్ష బళ్లారి సిటీ అభ్యర్థి పేరును ప్రకటించడంతో ఒక్కసారిగా ఎన్నికల కోలాహలంకు శ్రీకారం చుట్టినట్లయ్యింది. ఇటీవలే గాలి జనార్ధన్‌రెడ్డి కేఆర్‌పీపీ పార్టీని స్థాపించిన విషయం విధితమే. బళ్లారి, రాయచూరు, కొప్పళ , విజయనగర జిల్లాల్లో ఇప్పటికే వివిధ పార్టీల నుంచి నాయకులు కొందరు చేరుతుండడం గమనార్హం. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కేఆర్‌పీపీ పార్టీలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఊపందుకుంది. గాలి జనార్ధన్‌రెడ్డికి బళ్లారి జిల్లాలో తన రాజకీయ ప్రాబల్యాన్ని చూపించే అనివార్యత తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో తన సతీమణి లక్ష్మిఅరుణకు బళ్లారి స్థానానికి టికెట్ డిక్లర్ చేయడంతో బళ్లారి జిల్లా రాజకీయ వేదిక రంగు పులుముకుంది.

# శరీరంపై స్పర్శలేని మచ్చలు కుష్టు వ్యాధి కావొచ్చు..!

-జిల్లా లెప్రసి అధికారి అనుపమ జేమ్స్, పారా మెడికల్ ఆధికారి రవికుమార్ -ఉరవకొండ సచివాలయం 1లో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం, ప్రతీజ్ఞ

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :



ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

శరీరంపై స్పర్శలేని మచ్చలు, ముఖం, చెవులు, ఎద, వీపు మీద నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు, కనుబొమ్మలు రాలిపోవుట, కాళ్ళు చేతులు తిమ్మర్లు /వాపులు, ముక్కుదూలం అణిగిపోవుట, గాలి ఆడకపోవడం బొటనవ్రేలు, చిటికెనవ్రేలు, మణికట్లు పనిచేయకపోవడం, కాలివ్రేళ్లు నేలకు రాసుకోవడం, పాదాలు, చేతులపై బొబ్బలు రావడం కుష్టు వ్యాధి లక్షణాలు కావొచ్చని జిల్లా లె ప్రసి అధికారి అనుపమ జేమ్స్, జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ రవికుమార్ పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వరకు జరుగుతున్న స్పర్శ కుష్టు వా ్యధి నివారణ కార్యక్రమంపై మంగళవారం పట్టణంలోని స్థానిక సచివాలయం–1లో అవగాహన కార్యక్రమం నిర్వహించగా వారితోపాటు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసర్ తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియా లెప్రీ అను బాక్టీరియా వలన వస్తుందని లక్షణాలు కనిపించడానికి 3 నుంచి 5 సంవత్సరాల పట్టవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టు వ్యాధి నివారణకు యండిటీ మందులు పూర్తీ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వైద్యులచే వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మొదటి నెల వైద్యునివద్ద, రెండవ నెల నుండి ఏఎన్ఎం ద్వారా ఇంటివద్దనే మందులు తీసుకోవచ్చన్నారు. మందులను క్రమం తప్పకుండా వాడవలెనన్నారు. రాష్ట్రాన్ని కుష్ఠురహితంచేద్దాం!! చేతులు కలుపుదాం!! కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం!! అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, యోతీలాల్ నాయక్, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు సుభాషిణి, మాలశ్రీ, అర్చన సుమలత, లక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య ప్రరిష్కారానికి ప్రాధాన్యత

గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త :



కౌన్సిల్‌మీట్ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో మెరుగైన మౌళిక వసతులతో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం అత్యవసర కౌన్సిల్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు లేవనెత్తిన సమస్యల పరష్కారానికి దాదాపు 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో రోడ్లు, డ్రేనేజి, స్పాట్ డెలివరీ ట్యాంకుల ఏర్పాటుకు సమావేశం తీర్మానించారు. అజెండాలో పొందుపరిచిన పలు ప్రతిపాదనలకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్య క్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, వైస్‌చైర్మన్ వరలక్ష్మియాదవ్, సంబంధిత అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులకు ఆహ్వానం

పుట్టపర్తిటౌన్, జనవరి 31, ప్రభాతవార్త : జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులను నిరుద్యోగుల కోసం ప్రారంభిస్తున్నామని, ఆసక్తి గలవారిని ఈ కోర్సులకు ఆహ్వానిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ సాబ్, కో ఆర్డినేటర్ ఆంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిడాఫ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కోర్సులు బుక్కపట్నంలోని డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, డిగ్రి, ఆపైన చదివిని యువతీయువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు 9640899337కు లేదా నేరుగా బుక్కపట్నంలోని స్కిల్ హబ్‌లో సంప్రదించగలరని తెలిపారు.

# వైసిపి నాయకుని కుమారుడు వివాహ రిసెప్షన్‌కు హాజరైన సిఇసి సభ్యులు



నూతన వధూవరులను ఆశీర్వదించిన సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు, జనవరి 31, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీనివాస కల్యాణ మండపంలో వైసిపి నాయకుడు, 1వ వార్డు స్టోర్ డీలర్ అయ్యుబ్ ఖాన్ కుమారుడు సల్మాన్ వివాహ రిసెప్షన్ వేడుకలకు వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి ఆయన తనయుడు ఎస్‌వి విద్యాసంస్థల అదినేత చక్రధర్ రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం కదిరిలో వీరి వివాహం జరుగగా, కొత్తచెరువులోని శ్రీనివాస కల్యాణ మండపం నందు వలిమా వేడుకలను నిర్వహించి వివాహ రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి, కొత్తచెరువు మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాన్‌గ్రాడ్యుయేషన్ వెటర్నియన్స్ ఫెడరేషన్ నూతన డైరీ ఆవిష్కరణ



నూతన డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, జనవరి 31, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పశుసంవర్ధక శాఖ నాన్ గ్రాడ్యుయేషన్ వెటర్నియన్స్ ఫెడరేషన్‌చే తయారు చేయబడిన 2023 సంవత్సరం నూతన డైరీని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్.శుభదాస్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఎపిఎన్‌జివిఎఫ్ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పిఎన్‌జివో పుట్టపర్తి తాలూక అధ్యక్షులు లింగారామ్మోహన్, కదిరి తాలూక అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర జూనియర్ మరియు వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎల్ సూర్యనారాయణ, రాష్ట్ర లైవ్ స్టాక్ సర్వీస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎస్ సురేష్ నాయక్, ఉమ్మడి అనంతపురం జిల్లా లైవ్‌స్టాక్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శశిధర్, వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీమతి నిర్మల బాయి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. త

# కౌన్సిల్ సమావేశంలో సమస్యల ఏకరువు

- పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాలంటూ అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు..- తమ పట్ల భయమో... లేక భక్తితో కూడిన అభిమానమో.. నాకు తెలియదు... - వైస్‌చైర్మెన్-2 నైరుతిరెడ్డి
- తమ వార్డు పట్ల నిర్లక్ష్యం తీరులో ఓ సాధారణ కాంట్రాక్ట్ ఉద్యోగి... అతని పట్ల చర్యలు తీసుకోరా.. ఎందుకింత వివక్షత.. అంటూ అధికారులను ప్రశ్నించిన టిడిపి కౌన్సిలర్





గుంతకల్లు పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ ఎన్.భవాని, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్నలు.కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న వైస్‌చైర్మెన్ -2 సి.బి.నైరుతిరెడ్డి.,కౌన్సిల్‌లో తన వార్డు సమస్యల పట్ల ఏకరువు పెడుతున్న టిడిపి కౌన్సిలర్ మహమ్మద్ షరీఫ్.

గుంతకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం " కౌన్సిల్ వారి సాధారణ సమావేశం " కార్యక్రమంలో అధికార పార్టీ వైకాపా, ప్రతిపక్ష పార్టీ టిడిపి కౌన్సిలర్లు సైతం ఒకే విదంగా తమతమ వార్డుల్లో సమస్యల పట్ల ఏకరువు పెట్టడం విశేషం. సదరు కౌన్సిల్ సమావేశం కార్యక్రమంకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షత వహించగా మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధి పనుల కార్యక్రమాల అజెండా ప్రతిపాదనల నిర్వహణతో పాటు పట్టణంలోని ఆయా వార్డులలోని సమస్యల పట్ల అధికార,ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు తమదైనశైలిలో ప్రజాసమస్యలపై తమతమ గళం వినిపించారు. ఈక్రమంలో తమ వార్డులలో ప్రధానంగా మురుగుకాల్వల పరిశుభ్రతల దుస్థితిలో ఆయా కార్మికుల లేమి పట్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై తమను నిలదీస్తున్న తీరుపై వివరంగా విపులంగా అధికారుల వద్ద మొరపెట్టుకుంటూ నూతనంగా విధులకు తీసుకున్న కాంట్రాక్ట్ కార్మికులైన 40మంది వివరాలను తెలపాలంటూ కోరడం గమనార్హం, వారి డిమాండ్‌పై ఓవైపు మున్సిపల్ కమీషనర్ ఓ శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ప్రశ్నిస్తూ అతనికే వంతు పాడుతున్న తీరులో తన ఛాంబర్‌లో కలవాలని ఆదేశించడం విశేషం. అలాగే ఆయా నూతన కాంట్రాక్ట్ కార్మికుల వివరాల పట్టికను మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అందించాలంటూ తనదైనశైలిలో ఆదేశాలివ్వడం కొసమెరుపు. ఈక్రమంలో సమావేశంలో భాగంగా పోర్టర్‌లైన్‌కు చెందిన టిడిపి కౌన్సిలర్ మహమ్మద్‌షరీఫ్ తన ప్రసంగంలో ఉద్వేగభరితంగా భాధను వ్యక్తం చేస్తూ నీటి విడుదల విషయంలో తన వార్డు ప్రజల పట్ల ట్యాంకు వద్ద విధుల ఏర్పాటులోని ఓ సాధారణ కాంట్రాక్ట్ కార్మికుడు ఎమ్మెల్యే ఆదేశాలంటూ మీరు టిడిపి వారంటూ వివక్షత చూపిస్తూ ఇబ్బందులు కల్గిస్తున్న తీరు హేయంగా ఉందన్నారు. అతని తీరు పట్ల అధికారులకు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లి తన వార్డు సమస్యల పరిష్కరం చర్యలు వార్డులో తాను ఓ ప్రజాప్రతినిధిగా గర్వభంగంగా ఉందని, ఎన్నిమార్లు మీ దృష్టికి తీసుకురావాలని, అతని పట్ల మమకారం ఏంటని, ఓ సాధారణ కాంట్రాక్టర్ తీరుపై చర్యలు లేవా అని కౌన్సిల్‌ను ప్రశ్నించారు. దీ ంతో కమీషనర్‌తో పాటు చైర్‌పర్సన్‌లు స్పందించి సమస్యలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తదుపరి సమావేశంలో వైస్‌చైర్మెన్–2 సి.బి.నైరుతిరెడ్డి స్పందిస్తూ తన వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనుల నిర్వహణలో తనవంతు భాధ్యతగా దగ్గరుండి శుభ్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తదుపరి పలు వార్డుల కౌన్సిలర్లు మాట్లాడుతూ నిధులను కేటాయించడం ఉన్నట్లు పేర్కొనడమే కాని పనుల ఆచరణలో కాలాతీతమౌతుందని ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. అందుకు కమీషనర్ స్పందిస్తూ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, త్వరలోనే ఆయా పనుల నిర్వహణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీఇచ్చారు. పట్టణంలోని అన్నివార్డులలో పారిశుధ్యం పనుల నిర్వహణతో పాటు అపరిశుభ్రతలపట్ల, పరిశుభ్రతల చెత్తబుట్టల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్యం తెచ్చేందుకు వార్డుల కౌన్సిలర్లు కూడా సహకరిస్తూ వార్డుల పర్యటనలకు తరలి రావాలని కమీషనర్‌తో పాటు చైర్‌పర్సన్‌లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులుతో పాటు వివిధ శాఖల పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి నూతన సర్వీసులు అసాధ్యం...

- నూతన అద్దె బస్సులు రానున్నాయి...- హైదరాబాద్ వైపు ఉమ్మడి జిల్లాలో 8 సర్వీసులు రద్దు....- ఆర్‌టిసి ఆర్ఎం సుమంత్ ఆర్ అదోని- ఓ ఉన్నతాధికారి భాధ్యతల విస్మరణ దిశగా ఆర్‌టిసి ఆర్ఎం వ్యాఖ్యలు



గుంతకల్లు ఆర్టీసి బస్టాండ్‌లో తన సిబ్బందితో పర్యవేక్షిస్తున్న ఆర్‌టిసి ఆర్.ఎం. సుమంత్ ఆర్ అదోని.

గుంతకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

గుంతకల్లు ఆర్టీసి డిపో అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం వరకు కొనసాగిస్తున్న బస్సుల విషయంలో ప్రభాతవార్త ఇంటర్వ్యూలో ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ (ఆర్ఎం) స్థాయిలో ఓ ఉన్నతాధికారిగా భాధ్యతల విస్మరణ దిశగా తన వంతు భాధ్యతారాహిత్య తీరుగా వ్యాఖ్యలు పలు విమర్శలకు తావివ్వడం గమనార్హం. ఎ.పి. ఆర్‌టిసి చైర్మెన్ ఎ.మల్లికార్జునరెడ్డి సోమవారం గుంతకల్లు పర్యటనలో భాగంగా డిపో సందర్శనానికి విచ్చేస్తున్న సమాచారంతో ఆర్టీసి ఆర్.ఎం.సుమంత్ ఆర్ అదోని తన సహచర సిబ్బంది సివిల్ ఇంజనీర్ జి.సురేంద్రబాబు బృందంతో గుంతకల్లు ఆర్టీసి బస్టాండ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తకు తెలిపిన వివరాల మేరకు...గుంతకల్లు డిపోలోని బస్సుల కాలం చెల్లిన విషయాలలో వాటి మరమ్మత్తుల పట్ల సమస్యల పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తన ప్రమేయం లేదంటూ భాధ్యతారాహిత్య తీరులో వ్యాఖ్యలు చేసిన తీరుండటం కొసమెరుపు. గుంతకల్లు డిపోలో కాలం చెల్లిన బస్సులను రోడ్డెక్కించి ఇటు డ్రైవర్ల, అటు ప్రయాణీకులకు అనారోగ్య సమస్యలకు తావిస్తున్నట్లు పలు విమర్శలు ఉన్నాయని ప్రభాతవార్త ప్రశ్నించగా అందుకు ఆయన సమాధానమిస్తూ కాలం చెల్లిన బస్సుల పట్ల స్పందిస్తూ 8బస్సులను గుర్తించి ఆయా బస్సులను పూర్తి మరమ్మత్తుల చర్యలు చేపట్టి ప్రయాణాలకు సిద్ధం చేస్తున్నామని, తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదంటూ సమాదానంగా దాటవేశారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో నూతన బస్సులు ఏర్పాటు నూతనంగా పల్లెవెలుగు అద్దె ( హయ్యర్ ) బస్సులు గుంతకల్లు డిపోకు 6 కేటాయించగా 2బస్సులు బళ్లారి, 4బస్సులు ఆదోని ప్రాంతంకు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. ఇతర డిపోల నుండి సుదూర ప్రాంతాలుగా ఉన్న శ్రీశైలం,మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకు, కడప, హైదరాబాద్ వంటి నగరాలకు బస్సు సౌకర్యాల కల్పన పట్ల చొరవ చూపడం లేదని, నూతన సర్వీసులుగా పునరుద్దరిస్తూ డిపో అభివృద్ధికి దోహదం చేయాలని ప్రశ్నించగా ఆయన తనదైనశైలిలో " నూతన సర్వీసులు అసాధ్యమని " ప్రయాణీకులు ప్రస్తుతం ఉన్న రూట్ల సర్వీసుల ద్వారా ఆయా బస్సుల ప్రయాణాలతో తమతమ గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొనడం ఎంతవరకు సమంజసమో ఆయన విజ్ఞతకే తెలియాలి. గతంలో గుంతకల్లు డిపో నుండి హైదరాబాద్ నగరానికి సర్వీసు (పర్మిట్) ఉండగా ఆ రూటుకు బస్సు సౌకర్యం రద్దు చేయడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, సదరు రూటుకు బస్సు సౌకర్యం కోరుతున్నారని ప్రశ్నించగా... అందుకు ఆయన స్పందిస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన తీరు కారణంగా అనంతపురము,పుట్టపర్తి ఉమ్మడి జిల్లాలో దాదాపు 8బస్సులు సర్వీసులను రద్దు చేయడం జరిగిందని, అందులో గుంతకల్లు డిపో ఒకటని పేర్కొనడం కొసమెరుపు. కాలం చెల్లిన బస్సుల విషయంను ప్రస్తావించగా డిపోలో అటువంటి వాటికి మరమ్మత్తులు చేపట్టామని పేర్కొనగా గత కొద్ది రోజుల క్రితం బస్టాండ్‌లోనే పలు బస్సులు బ్రేకులు ఫెయిల్ కావడం, పలు సమస్యలతో మొరాయించిన సందర్భాలున్నాయని ప్రశ్నించగా అందుకు సంబందిత మరో అధికారి భాధ్యతలంటూ ఆయన తాను ఓ ఉన్నతాధికారి అన్న విషయంను విస్మరింపు ధోరణిలో జవాబివ్వడం కొసమెరుపు.

## గుంతకల్లు డిపో అభివృద్ధిలో ఉన్నతాధికారుల వివక్షత...? :

గుంతకల్లు డిపో అభివృద్ధిలోను, నూతన బస్సుల ఏర్పాటులో ఉన్నతాధికారులు వివక్షత చూపుతున్నారని, స్థానిక అధికారులు మాత్రం వారి ఆదేశాల మేరకు డిపోలో బస్సుల నిర్వహణలో సిబ్బందిపై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనిభారం చేస్తూ అనారోగ్య భాధితులుగా చేయడమే లక్ష్యంగా కాం ట్రాక్ట్ వర్కర్లచే విధుల నిర్వహణ చర్యలు చేపడుతూ ప్రయాణీకుల ఆరోగ్య భద్రతలకు భంగకరంగా కార్యకలాపాలు సాగుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉరవకొండ, కళ్యాణదుర్గం తదితర డిపోల నుండి గుంతకల్లు మీదుగా హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగిస్తూ ఆయా డిపోల అభివృద్ధిని చాటుకుంటున్న తీరుండగా కేవలం గుంతకల్లు డిపో అభివృద్ధి పట్ల జిల్లా ఉన్నతాధికారుల నియంత వైఖరి తీరుగా వివక్షత చూపుతున్నారన్న విమర్శలు ఉండటం గమనార్హం, ఈక్రమంలోనే కడప, శ్రీశైలం వంటి ప్రాంతాలకు ఉరవకొండ డిపో నుండి గుంతకల్లు మీదుగా కడపకు బస్సులు ఏర్పాటు, రాయదుర్గం నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బస్సు ఏర్పాటులోను, అలాగే కర్నాటక రాష్ట్రం బళ్లారి, శివమొగ్గ, దావణగేరి, బెంగళూరు ప్రాంతాల నుండి ఓవైపు కడప, మరోవైపు శ్రీశైలంకు ఆయా డిపోల బస్సులు గుంతకల్లు మీదుగా రాకపోకలు సాగిస్తూ ప్రయాణీకుల మన్ననలతో పాటు మెరుగైన సేవల ప్రయాణ భద్రతలుగా సర్వీసులు నడుపుతున్న తీరును ఆర్టీసి యాజమాన్యం గుర్తించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గుంతకల్లు డిపో ప్రారంభంలో దాదాపు 69 బస్సులతో సర్వీసులు మెరుగుగా అందిస్తున్న తీరును విస్మరించిన తీరుగా ప్రస్తుతం స్థానిక డిపోలో ఓ భాధ్యతగా ఉన్న ఉన్నతాధికారి (డిఎం) సైతం తన వంతు సేవలను అందించడంలో వైఫ్యలం చెందారనడానికి తార్కాణంగా ప్రస్తుతం 42 బస్సులకు పరిమితంగా నూతన బస్సుల పట్ల, సర్వీసుల పట్ల వివక్షతగా అరకొర మరమ్మత్తుల నిర్వహణలో పలు బస్సులు డిపోలో ప్రయాణాల సేవలను అందిస్తున్న తీరు హాస్యాస్పదం అన్న విమర్శలు లేకపోలేదు.

## ఆర్టీసి ఆదాయంకు అడ్డుపడితే చట్టపరమైన చర్యలు... :

ఇదిలా ఉండగా ఆయన ఆర్టీసి బస్టాండ్ పరిధిలో గల ఆదాయ వనరులుగా ఉన్న వ్యాపార సముదాయాల రికార్డులను పరిశీలించామన్నారు. గత కొద్ది మాసాల క్రితం బస్టాండ్ పరిధిలోని ఖాళీ స్థలంలో వ్యాపార సముదాయాలకై నెలసరి అద్దె చెల్లింపులకు గాను టెండర్లు దాఖలుకు పిలుపునిచ్చారు. దాదాపు లక్షలాది రూపాయలు అడ్వాన్సులు చెల్లించి సదరు టెండర్లు దాఖలుతో హక్కులను పొందిన లబ్ధిదారులు సదరు స్థలం విషయంలో ఎన్నో యేళ్ల క్రితం నుండి ఆటోలను నడుపుతూ జీవనం సాగిస్తున్న తమ కుటుంబాల పట్ల వివక్షత తగదంటూ అడ్డుకోవడం జరిగింది. నాడు స్థానిక ఆటోవాలాలకు, ఆర్టీసి డిఎంకు మధ్య పోలీసుల ప్రమేయంతో సయోధ్య కుదర్చడంతో టెండర్లు హక్కులను పొందిన లబ్దిదారులకు సదరు స్థలం విషయంలో ఆర్టీసి యాజమాన్యం మోసపూరితంగా వ్యవహరించిందంటూ బాహటంగా పేర్కొని ఆర్టీసి ఆదాయంకు గండిగా మారిన వైనం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు స్థల వివాదం విషయంలో ఆర్టీసి ఆదాయంకు గండి పడే విధానాలకు స్వస్థి పలకాలన్న కాంక్షగా ఆర్ఎం తన సిబ్బందితో పర్యవేక్షిస్తూ అడ్డుగా ఉన్న వాటి పట్ల వివక్షత చూపకుండా ఆర్టీసికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఆదాయంతో పాటు ప్రమాద రహితంగా చర్యలు చేపట్టాలని స్థానిక డిపో అధికారులకు ఆదేశించారు. దీంతో టెండర్ లబ్దిదారుల తీరు. ఆటోవాలాల తీరు ఏమేరకు సత్ఫలితాలను ఇస్తుందో వేచిచూడాల్సిందే.

# బళ్లారి జిల్లాధికారిపై నిరసనగళం

- సమస్య తీర్చాలంటూ నివాసం వద్దకు వెళ్లిన హాస్టల్ విద్యార్థులపై మండిపడ్డ జిల్లాధికారి తీరుపై ఎస్‌ఎఫ్‌ఐ ప్రతిఘటన

బళ్లారి, జనవరి31, ప్రభాతవార్త ;



ప్రతిఘటన జరుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ, జిల్లా సీపీఎం నాయకులు

నగరంలోని ఎస్టీ హాస్టల్ విద్యార్థులు తమకు ఇస్తున్న ఆహారం నాసిరకంగా ఉన్నదని, మెనూ ప్రకారం ఉపహారం, భోజనాలు అందించడంలేదని, తమ సమస్యను పరిష్కరించాలని జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి నివాసం వద్దకు వెళ్లిన విద్యార్థుల్ని సమస్యను ఆలకించకుండా హాస్టల్ నుంచి విద్యార్థుల్ని గెంటేయాలని అధికారులకు మౌకిక ఆదేశాలు జారీ చేసిన జిల్లాధికారి తీరుకు నిరసనగా జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ, జేఎంఎస్ విదార్థి, కార్మిక సంఘాలకు చెందిన కార్యకర్తలు జిల్లాధికారి కార్యాలయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. నగరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వసతి నిలయాల్లో సమస్యలు తాండవిస్తున్నా తాలూకా సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, వార్డెన్‌లు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహ కార్యదర్శి భీమన్నగౌడ, జిల్లా అధ్యక్షులు తరంగిణి, శివారెడ్డి, జె.సత్యాబాబు తదితరులు ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను చక్కగా ఆలకించి పరిష్కరించక విద్యార్థులపైనే విరుచుకుపడిన జిల్లాధికారి ప్రవర్తన ఖండనీయమని పేర్కొన్నారు. రాత్రిపూట విద్యార్థులు జిల్లాధికారి నివాసం వద్దకు వెళ్లి తమ సమస్య గురించి చెప్పగా, మీ వార్డెన్, తాలూకా అధికారికి సమస్యను చెప్పుకోండని తెలిపిన జిల్లాధికారి, వెంటనే సంబంధిత సాంఘిక సంక్షేమశాఖ అధికారికి ఫోన్ ద్వారా తన నివాసం వద్దకు వచ్చిన 25 మంది విద్యార్థుల్ని హాస్టల్ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం జిల్లాధికారి అలక్ష్యధోరణికి నిదర్శనమని చెప్పారు. హాస్టల్‌వార్డెన్ శివప్పను తక్షణమే తొలగించాలని డీసీ నివాసం వద్దకు వెళ్లిన విద్యార్థుల్ని ఈనెల 26వ తేదీన ఉదయం మానసిక హింసకు గురిచేశారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మైకు రాసిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని డీసీ కార్యాలయం అధికారికి అందజేశారు. సుమారు గంటసేపు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రతిఘటనలో పాల్గొని హాస్టల్ వార్డెన్, సమాజ కళ్యాణ అధికారుల తీరుకు నిరసనగా నినాదాలు చేశారు.

